క్లుప్తంగా

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

కల్హేర్(నారాయణఖేడ్): గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మార్డిలో మంగళవారం గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం కల్హేర్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న ఎండీ అజీంను పరామర్శించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రాంసింగ్, ఎంపీపీ గుర్రపు సుశీలఅంజయ్య, జెడ్పీటీసీ నర్సింహారెడ్డి, ఎస్‌ఆర్‌ఐ గుర్రపు మశ్చేందర్, రైతుబంధు అధ్యక్షుడు దుర్గారెడ్డి, నాయకులు జనర్దన్, గుర్రపు జలందర్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక, ఆర్థిక అంశాలపై అవగాహన


మాట్లాడుతున్న ఎస్‌ఐ రామానాయుడు

న్యాల్‌కల్(జహీరాబాద్): విద్యతో పాటు సామాజిక, ఆర్థిక అంశాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని హద్నూర్ ఎస్‌ఐ రామానాయుడు అన్నారు. మండల పరిధిలోని హద్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలు, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, దొంగతనాలు, పోక్సో చట్టం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయన్నారు. చట్టలపై సరైన అవగాహన లేకపోవడంతో చాలామంది తల్లిదండ్రులు బాల్యవివాహాలు చేస్తున్నారని, ఇది చట్టపరంగా నేరమన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అమృత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దిగ్వాల్ పాఠశాలలో హరితహారం


మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు

కోహీర్(జహీరాబాద్): మండలంలోని దిగ్వాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరాజోద్దీన్ హరితహారంలో భాగంగా తన సొంత డబ్బులతో కొనుగోలు చేసిన మామిడి, జామ, పనస, నేరెడు, సపోటా మొదలగు పండ్ల మొక్కలను మంగళవారం పాఠశాల ఆవరణలో నాటారు. ఈ నెలాఖరు లోపు బదిలీపై వెళ్లనున్న హెచ్‌ఎం సిరాజోద్దీన్ చిరకాలం తాను గుర్తుండిపోయే విధంగా మొక్కలు నాటినట్లు తోటి ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వర్, జయరాజ్, శ్రీనివాస్, డాక్టర్ వసంత్‌రాజ్, భార్గవి, భార్గవి, సుమతి, గుణవతి, విజయలక్ష్మి, లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల నుంచి కానుకుంట వరకు చేపడుతున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఎంపీపీ సద్ది ప్రవీణ, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులను నాణ్యతగా చేపట్టాలని అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో నాయకులు సద్ది విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'ఆశావర్కర్లకు అప్పగించొద్దు'

పటాన్‌చెరు టౌన్: అంగన్‌వాడీలు సమ్మె చేపట్టిన సందర్భంగా ఆశావర్కర్లకు అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ బాధ్యతలను అప్పగించొద్దని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్ల ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గీతా, హైమవతి, మాధవి, వనజ, లక్ష్మి, శాంతి, సరిత, రంగలక్ష్మి, పాల్గొన్నారు.

గొర్రెలు పంపిణీ

పటాన్‌చెరు టౌన్: మండలం పరిధిలోని ఇంద్రేశం గ్రామంలో మంగళవారం 12 యూనిట్ల గొర్రెల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి శైలేంద్ర జస్వాల్, ఇంద్రేశం సర్పంచ్ దండు నరసింహులు, ఎంపీటీసీ మానెమ్మ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించని సమావేశాలెందుకు?

- అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం
- మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం



కొండాపూర్: మాట్లాడుతున్న ఎంపీపీ మనోజ్‌రెడ్డి

కొండాపూర్(సంగారెడ్డి): మండల కేంద్రమైన కొండాపూర్‌లో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. మూడు నెలకొకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశాల్లో సమస్యలు పరిష్కారం కాకపోవడంతో సర్వసభ్య సమావేశానికి హాజరయ్యేందుకు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఆసక్తి చూపడం లేదు. హాజరైన అధికారులు కూడా ఏదో వచ్చామా వెళ్లామా అనే చందంగా తమ నివేదికలను చదివి మమా అనిపించారు. సమావేశం ప్రారంభం కాగానే మిషన్ భగీరథ ఈఏ సతీష్‌పై కొండాపూర్ ఎంపీటీసీ నర్సింహారెడ్డి మండిపడ్డారు. ఎన్నిసార్లు చెప్పినా మిషన్ భగీరథ అధికారులు నీటిని సరఫరా చేయడంలో అలసత్వం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ ద్వారా నీళ్లు అందిస్తోందని గొప్పలు చెప్తుంటే క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా ఉందన్నారు. గ్రామాల్లో తాగునీటి సరఫరాలో అనేక ఇబ్బందులు ఉన్నాయని కొండాపూర్ సర్పంచ్ వాపోయారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, విద్యుత్ సమస్యలపై అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ప్రజాప్రతినిధులు ఆరోపించారు. ప్రజాప్రతినిధుల సమస్యలే పరిష్కరించకుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని విద్యుత్ ఏఈని సిద్దిరాజ్‌ను నిలదీశారు. సర్వసభ్య సమావేశాల్లో చర్చించిన సమస్యలు పరిష్కారమే కావడంలేదని పలువురు ప్రజాప్రతినిధులు వాపోయారు. అనంతరం ఎంపీపీ మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వైస్‌ఎంపీపీ లక్ష్మీరాంచంద్రయ్య, ఎంపీడీఓ మధులత, డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్, ఎంపీటీసీలు శ్రీనివాస్‌గౌడ్, రేణుక, సంతోష, గీత సర్పంచ్‌లు హేమలత పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై చర్యలేవి?


సమస్యలను వివరిస్తున్న సభ్యుడు

పుల్‌కల్(అందోల్): స్వయం సంఘాల నిధులు, గ్రామైక్య సంఘాల నిధులు దుర్వినియోగమైనా అధికారులు చర్యలు తీసుకోవడంలేదని పుల్‌కల్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు నిలదీశారు. ఎంపీపీ చైతన్య విజయ్‌భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం పుల్‌కల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీ శ్రీనివాస్‌చారి మాట్లాడుతూ గ్రామైక్య సంఘాల్లో మహిళలు చెల్లించిన రుణాలను కొందరు సిబ్బంది చేతివాటం ప్రదర్శించి నిధులను దుర్వినియోగం చేశారని, ఈ విషయంలో మహిళలు ఫిర్యాదు చేసినా ఐకేపీ అధికారులు స్పందించడంలేదని ఆరోపించారు. దీంతో నిధులు దుర్వినియోగంపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో విద్యుత్ తీగలు వేలాడుతున్నా ట్రాన్స్‌కో అధికారులు పట్టించుకోవడం లేదని మీన్‌పూర్ ఎంపీటీసీ దుర్గయ్య ఆరోపించారు. గ్రామశివార్లలోని విద్యుత్ స్థంభాలు ఒరిగిపోవడంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ రోడ్లు గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని వాపోయారు. ఇటీవల కురిసిన వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని సభ్యులు డిమాండ్ చేశారు. సమావేశంలో తహసీల్దార్ భాస్కర్‌కుమార్, ఎంపీడీఓ జయలక్ష్మి, ఆత్మకమిటీ అధ్యక్షుడు యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై నిర్బంధం తగదు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు
- కొనసాగుతున్న నిరవధిక సమ్మె


జహీరాబాద్ టౌన్: మాట్లాడుతున్న సాయిలు

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పరిధిలోని రంజోల్, అల్లీపూర్, మల్లాపూర్, బాబానగర్ తదితర ప్రాంతాల్లో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై నిర్బంధం ప్రయోగించడం తగదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెలో మంగళవారం పాల్గొని మద్దతుగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కనీసం వేతనం రూ.16వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మహిపాల్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

పటాన్‌చెరు: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో చేపట్టిన అంగన్‌వాడీ సమ్మెకు మద్దతుగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీల సమ్మెను ప్రభుత్వం అణచి వేయాలని చూస్తోందని ఆరోపించారు. సమ్మె డిమాండ్లు పరిష్కరించేవరకు సమ్మె చేపడతామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్మికులు గీతా, హైమవతి, రంగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు సంపూర్ణ మద్దతు

నారాయణఖేడ్: అంగన్‌వాడీ కార్మికుల పోరాటానికి కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి తెలిపారు. ఆర్డీఓ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు మంగళవారం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కౌన్సిలర్లు దారం శంకర్, వివేకానంద్, సద్దాం,నాయకులు వినోద్‌పాటిల్, దిగంబర్‌రెడ్డి, శంకర్ ముదిరాజ్, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి చిరంజీవి, కేవీపీఎస్ నాయకులు నర్సింహులు పాల్గొన్నారు.

సమ్మెకు మద్దతు

జిన్నారం(పటాన్‌చెరు): మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన సమ్మెకు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్, తదితర నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డె కృష్ణ, సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజుకు సమ్మె

హత్నూర(సంగారెడ్డి): తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మండల కేంద్రంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారంతో రెండో రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయుల నాయకురాలు మంగా, కవిత, మంజుల, సంగమేశ్వరి, ఆయాలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

వట్‌పల్లి(అందోల్): జోగిపేటలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు అందోలు–జోగిపేట మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు రంగ సురేష్, హరికృష్ణాగౌడ్, సీనియర్ నాయకులు ప్రవీణ్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణ, శివశంకర్‌గౌడ్, రాజేశ్వర్‌గౌడ్, అక్తర్, అలీఅబ్బాస్, బాలయ్య, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విచ్ఛిన్నానికి కుట్ర

సంగారెడ్డి టౌన్: అంగన్‌వాడీల సమ్మె విచ్ఛిన్నానికి ప్రభుత్వం కుట్ర చేస్తోందని సీఐటీయూ సహాయ కార్యదర్శి యాదగిరి మండిపడ్డారు. మంగళవారం సంగారెడ్డి మండల కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శశికళ, నాయకులు రజిత, విజయ, సుజాత, సంతోష, భూదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలి

మునిపల్లి(అందోల్): అంగన్‌వాడీలకు న్యాయం చేయాలని రైతు సమైఖ్య రాష్ట్ర అధ్యక్షుడు పృథ్వీరాజ్ ప్రభుత్వాన్ని కోరారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు మద్దతు పలికారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రమేష్‌గౌడ్, ఆయా గ్రామాల ఆంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఉద్యోగం పేరిటా నిలువు దోపిడీ**

పటాన్‌చెరు టౌన్: పార్ట్ టైం జాబ్స్.. అదనపు ఆదాయమని చెప్పి ఇద్దరి నుంచి రూ.34 లక్షలు దోపిడీ చేసిన సంఘటన అమీన్‌పూర్ పోలీసుస్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. అమీన్‌పూర్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని కిష్టారెడ్డిపేటకు చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగికి గత నెల 22న పార్ట్ టైం జాబ్ పేరుతో మెసేజ్ వచ్చింది. మెసేజ్‌ను తెరిచి వివరాలు నమోదు చేసి టాస్కులు పూర్తి చేశాడు. ఈ క్రమంలో 11దఫాలుగా రూ.29.4లక్షలు చెల్లించాడు. చివరికి తన డబ్బుతో పాటు వచ్చిన కమిషన్ ఇవ్వాలని కోరగా సైబర్ మోసగాళ్లు స్పందించలేదు. దీంతో మంగళవారం సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మరో ఘటనలో..

పటాన్‌చెరు పట్టణ పరిధిలోని కిష్టారెడ్డిపేటకు చెందిన వ్యక్తి ఫోన్‌కు సోమవారం ఉద్యోగం పేరిటా మెసేజ్ వచ్చింది. దీంతో మెసేజ్ తెరిచి వివరాలు నమోదు చేసుకొని పలు దఫాలుగా రూ.5 లక్షలు చెల్లించి ఇచ్చిన టాస్కులను పూర్తి చేశాడు. ఈ క్రమంలో బాధితుడు కమిషన్‌తో పాటు తన డబ్బు తిరిగి చెల్లించాలని కోరగా సైబర్ మోసగాళ్లు స్పందించలేదు. దీంతో బాధితుడు తాను మోసపోయినట్లు గుర్తించి సైబర్ పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశాడు. పై రెండు ఘటనలపై అమీన్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

◆ **క్రీడాపోటీలు ప్రారంభం**

మునిపల్లి(అందోల్): 14 నుంచి 17 ఏళ్లలోపు బాలబాలికలకు నిర్వహించనున్న క్రీడల పోటీలను ఎంపీపీ శైలజ, జడ్పీటీసీ మీనాక్షిసాయికుమార్ మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాల, బుదేరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ హరినందన్‌రావు, ఎంఈఓ దశరథ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, ఎస్‌ఐ రాజశేఖర్, ఉపసర్పంచ్ నాగేశ్ పాల్గొన్నారు.

కల్హేర్‌లో..

కల్హేర్(నారాయణఖేడ్): సిర్గాపూర్ మండల కేంద్రంలో స్కూల్ గేమ్స్‌ను ఎంపీపీ మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. మొదటిరోజు వాలీబాల్, ఖోఖో, ఇతర క్రీడలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ శంకర్, సర్పంచ్ జంగం స్వప్న, ఎంపీటీసీ పీరప్ప, నాయకులు మాధవరావుపాటిల్ పాల్గొన్నారు.

◆ **నియామకం**

నారాయణఖేడ్: నిజాంపేట్ మండల బీజేపీ అధ్యక్షుడిగా నిజాంపేట్‌కు చెందిన పుట్ట కాశీనాథ్ ముదిరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా బాచేపల్లికి చెందిన బబ్యానాయక్ నియమితులయ్యారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జన్‌వాడె సంగప్ప, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మారుతిరెడ్డి, ఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్ పాల్గొన్నారు.

◆ **గంగమ్మతల్లికి పూజలు**

◆ హత్నూర(సంగారెడ్డి): మండలంలోని సిరిపుర లింగాపూర్ గ్రామ శివారులోని సినిమాక్క చెరువు వద్ద మంగళవారం రెండు గ్రామాల ప్రజలు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు.

చట్టసభల్లో బీసీలకు ప్రాధాన్యత పెరగాలి

◆ జిన్నారం(పటాన్‌చెరు): చట్టసభల్లో బీసీలకు ప్రాధాన్యత పెరగాల్సిన అవసరం ఉందని, అప్పుడే బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందని చిట్కుల్ సర్పంచ్ నీలం మధు అన్నారు. గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి గ్రామంలో మత్స్యశాఖ ఆత్మీయ సమ్మేళనాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 65లక్షల జనాభా ఉన్న ముదిరాజ్‌లను సీఎం కేసీఆర్ విస్మరించటం బాధాకరమన్నారు. అనంతరం భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయంలో నీలం మధు పూజలు నిర్వహించారు.

◆ **బోనాలతో గ్రామం సుభిక్షం**

పటాన్‌చెరు టౌన్: శ్రావణమాసంలో జరిగే బోనాలతో గ్రామం సుభిక్షంగా ఉంటుందని ప్రజలు విశ్వసిస్తారని నీలం మధు అన్నారు. పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలోని మల్లికార్జున్ నగర్ కాలనీలో ఎన్‌ఎంఆర్ యువసేన సభ్యులు ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ప్రారంభోత్సవానికి నీలం మధు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

◆ **ఖేడ్‌కు నూతన బస్సులు**

నారాయణఖేడ్: ఖేడ్ ప్రాంతం కర్ణాటక, మహారాష్ట్రల సరిహద్దులతో పాటు మారుమూల ప్రాంతంలో ఉన్నందునా 10 కొత్త బస్సులను మంజూరుచేసి త్వరలో ఖేడ్ ఆర్టీసీ డిపోకు పంపుతామని ఆర్టీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ పురుషోత్తం తెలిపారు. నారాయణఖేడ్ డిపోను మంగళవారం రీజినల్ మేనేజరు సుదర్శన్, డిప్యూటీ రీజినల్ మేనేజరు జ్యోత్స్న, రీజినల్ డిప్యూటీ మేనేజరు దైవాదీనంలతో కలిసి సందర్శించారు.

◆ **బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాంరెడ్డి**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): సదాశివపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గడీల రాంరెడ్డిని నియమిస్తూ మంగళవారం సంగారెడ్డి ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు నిర్మలాజగ్గారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన్న, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్య తెలంగాణే లక్ష్యం'


ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చింతా ప్రభాకర్

కంది(సంగారెడ్డి): ఆరోగ్య తెలంగాణగా రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. మంగళవారం కంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు సరైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందించేందుకు ప్రభుత్వం సమగ్ర మహిళా ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ కేంద్రం ద్వారా అవసరమైన స్క్రీనింగ్ వైద్య పరీక్షలు, వ్యాధి నిర్ధారణ, చికిత్స, మందుల పంపిణీ వంటి సేవలను ఉచితంగా అందజేస్తోందని వివరించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, ఎంపీపీ సరళా పుల్లారెడ్డి, జెడ్పీటీసీ కొండల్‌రెడ్డి, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ విశ్వప్రసాద్, ఎంపీఓ మహేందర్‌రెడ్డి, అత్మ కమిటీ చైర్మన్ కృష్ణగౌడ్, ఎంపీటీసీ నందకుమార్, సర్పంచ్ విమలవీరేశం, వైద్యాధికారి ఉషారాణి, వైద్యులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి సహకరిస్తా

సదాశివపేట(సంగారెడ్డి): మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు ప్రియదర్శిని కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీతారామాంజనేయ అలయ నిర్మాణానికి సహకరిస్తానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు కౌన్సిలర్ నల్ల శివలక్ష్మీసత్యంగౌడ్ ఆధ్వర్యంలో వార్డులోని సీతారామాంజనేయ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు చింతా ప్రభాకర్‌ను కలిసి మద్దతు తెలిపి సన్మానించారు.

ప్రభుత్వాస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం

న్యాల్‌కల్ (జహీరాబాద్): ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం అందుతుందని డిప్యూటీ డీఎంహెచ్ఓ శంకర్ అన్నారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రంలో ప్రతి మంగళవారం మహిళలకు అన్ని రకాల పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో వైద్యులు స్వేతప్రియ, గణపతిరావు, హెల్త్ సూపర్‌వైజర్ మార్తా, నాయకులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.


గ్రామ పంచాయతీ భవనం పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ఆరోగ్య మహిళా కేంద్రం ప్రారంభం

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని వివరించారు. కార్యక్రమంలో వైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మునిపల్లిలో..

మునిపల్లి(అందోల్): ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మహిళ ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ శైలజా శివశంకర్, జెడ్పీటీసీ మీనాక్షిసాయికుమార్ ప్రారంభించారు. సర్పంచ్ రమేశ్, డాక్టర్ సంధ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు మెరుగైన వైద్య చికిత్సలు

హత్నూర(సంగారెడ్డి): మహిళలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు ప్రభుత్వం ఆరోగ్యం మహిళా కేంద్రాలను ప్రారంభించిందని ఎంపీపీ నర్సింహులు తెలిపారు. మంగళవారం హత్నూర ప్రభుత్వ దవాఖానలో ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, యువత అధ్యక్షుడు కిషోర్, వైద్యురాలు రజిని, నాయకులు బుచ్చిరెడ్డి, కిష్టయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

'రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే'


మాట్లాడుతున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

ఝరాసంగం(జహీరాబాద్): రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీ మంత్రి చంద్రశేఖర్ ధీమా వ్యక్తం చేశారు. దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఝరాసంగంతో పాటు కుప్పానగర్, ఎల్గోయి గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించి అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తనను జహీరాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే గెలిచిన వెంటనే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. పదేళ్ల కాలంలో సీఎం కేసీఆర్ చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తానన్నారు. అనంతరం ఝరాసంగం గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు ఇస్మాయిల్, అలీమ్, ఖాజాతో పాటు 20 మంది కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావు పాటిల్, ఎంపీపీలు దేవదాసు, గిరిధర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ మల్లన్నపాటిల్, ఎంపీటీసీలు శంకర్‌పాటిల్, శకుంతల, శంకరమ్మ, నాయకులు పాల్గొన్నారు.

సిద్ధివినాయక ఆలయంలో పూజలు

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని రేజింతల్ గ్రామ శివారులోని సిద్ధివినాయక ఆలయంలో మంగళవారం మాజీ మంత్రి చంద్రశేఖర్ పూజలు చేశారు.

జహీరాబాద్‌లో..

జహీరాబాద్: పట్టణంలోని దర్గా, చర్చిలలో మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ చీఫ్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ బుధవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎంపీపీ గిరిధర్‌రెడ్డి, జెడ్పీటీసీ నాగిశెట్టి రాథోడ్, నాయకులు ఎండీ ఖాజా, అర్షద్ పటేల్, షాకీర్, అర్షద్, గుండ్‌రెడ్డి పాల్గొన్నారు.

'ప్రజలకు అందుబాటులో ఉంటా'


కల్హేర్: స్కూల్ గేమ్స్ ప్రారంభిస్తున్న ఎంపీపీ మహిపాల్‌రెడ్డి

జహీరాబాద్: నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి తన వంతు సేవలందిస్తానని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై.నరోత్తం అన్నారు. మంగళవారం రాత్రి సిద్ధిలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గానికి తగిన సమయం కేటాయిస్తానన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతానన్నారు. ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. తొలుత సభ్యులు శాలువా, పూలమాలలతో ఆయన్ను సత్కరించారు. సమావేశంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు సంగ్రాం పాటిల్, కార్యదర్శి సి.వెంకటేశం, అసిస్టెంట్ గవర్నర్ మహిపాల్‌రెడ్డి, కోశాధికారి రఘునందన్ రెడ్డి, డాక్టర్లు చంద్రశేఖర్, శేషురావు, సీతారామరాజు, సభ్యులు వెంకట్‌రెడ్డి, సిద్ధన్న సంగమేశ్వర్, వై.జయసింహారెడ్డి, నాగభూషణం, నోయల్ దీపక్, రమేశ్, రాజయ్య, మోహన్, రుద్రప్పపాటిల్, పాపిరెడ్డి, లక్ష్మయ్య, శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.

క్లుప్తంగా

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

కల్హేర్(నారాయణఖేడ్): గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మార్డిలో మంగళవారం గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం కల్హేర్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న ఎండీ అజీంను పరామర్శించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రాంసింగ్, ఎంపీపీ గుర్రపు సుశీలఅంజయ్య, జెడ్పీటీసీ నర్సింహారెడ్డి, ఎస్‌ఆర్‌ఐ గుర్రపు మశ్చేందర్, రైతుబంధు అధ్యక్షుడు దుర్గారెడ్డి, నాయకులు జనర్దన్, గుర్రపు జలందర్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక, ఆర్థిక అంశాలపై అవగాహన


మాట్లాడుతున్న ఎస్‌ఐ రామానాయుడు

న్యాల్‌కల్(జహీరాబాద్): విద్యతో పాటు సామాజిక, ఆర్థిక అంశాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని హద్నూర్ ఎస్‌ఐ రామానాయుడు అన్నారు. మండల పరిధిలోని హద్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలు, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, దొంగతనాలు, పోక్స్ చట్టం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయన్నారు. చట్టలపై సరైన అవగాహన లేకపోవడంతో చాలామంది తల్లిదండ్రులు బాల్యవివాహాలు చేస్తున్నారని, ఇది చట్టపరంగా నేరమన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం అమృత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దిగ్వాల్ పాఠశాలలో హరితహారం


మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు

కోహీర్(జహీరాబాద్): మండలంలోని దిగ్వాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరాజోద్దీన్ హరితహారంలో భాగంగా తన సొంత డబ్బులతో కొనుగోలు చేసిన మామిడి, జామ, పనస, నేరేడు, సపోటా మొదలగు పండ్ల మొక్కలను మంగళవారం పాఠశాల ఆవరణలో నాటారు. ఈ నెలాఖరులోపు బదిలీపై వెళ్లనున్న హెచ్‌ఎం సిరాజోద్దీన్ చిరకాలం తాను గుర్తుండిపోయే విధంగా మొక్కలు నాటినట్టు తోటి ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వర్, జయరాజ్, శ్రీనివాస్, డాక్టర్ వసంత్‌రాజ్, భార్గవి, భార్గవి, సుమతి, గుణవతి, విజయలక్ష్మి, లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల నుంచి కానుకుంట వరకు చేపడుతున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఎంపీపీ సద్ది ప్రవీణ, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులను నాణ్యతగా చేపట్టాలని అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో నాయకులు సద్ది విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'ఆశావర్కర్లకు అప్పగించొద్దు'

పటాన్‌చెరు టౌన్: అంగన్‌వాడీలు సమ్మె చేపట్టిన సందర్భంగా ఆశావర్కర్లకు అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ బాధ్యతలను అప్పగించొద్దని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్ల ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గీతా, హైమవతి, మాధవి, వనజ, లక్ష్మి, శాంతి, సరిత, రంగలక్ష్మి, పాల్గొన్నారు.

గొర్రెలు పంపిణీ

పటాన్‌చెరు టౌన్: మండలం పరిధిలోని ఇంద్రేశం గ్రామంలో మంగళవారం 12 యూనిట్ల గొర్రెల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి శైలేంద్ర జస్వాల్, ఇంద్రేశం సర్పంచ్ దండు నరసింహులు, ఎంపీటీసీ మానెమ్మ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించని సమావేశాలెందుకు?

- అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం
- మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం



కొండాపూర్: మాట్లాడుతున్న ఎంపీపీ మనోజ్‌రెడ్డి

కొండాపూర్(సంగారెడ్డి): మండల కేంద్రమైన కొండాపూర్‌లో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. మూడు నెలకొకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశాల్లో సమస్యలు పరిష్కారం కాకపోవడంతో సర్వసభ్య సమావేశానికి హాజరయ్యేందుకు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఆసక్తి చూపడం లేదు. హాజరైన అధికారులు కూడా ఏదో వచ్చామా వెళ్లామా అనే చందంగా తమ నివేదికలను చదివిమమా అనిపించారు. సమావేశం ప్రారంభం కాగానే మిషన్ భగీరథ ఈఏ సతీష్‌పై కొండాపూర్ ఎంపీటీసీ నర్సింహారెడ్డి మండిపడ్డారు. ఎన్నిసార్లు చెప్పినా మిషన్ భగీరథ అధికారులు నీటిని సరఫరా చేయడంలో అలసత్వం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ ద్వారా నీళ్లు అందిస్తోందని గొప్పలు చెప్తుంటే క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా ఉందన్నారు. గ్రామాల్లో తాగునీటి సరఫరాలో అనేక ఇబ్బందులు ఉన్నాయని కొండాపూర్ సర్పంచ్ వాపోయారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, విద్యుత్ సమస్యలపై అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ప్రజాప్రతినిధులు ఆరోపించారు. ప్రజాప్రతినిధుల సమస్యలే పరిష్కరించకుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని విద్యుత్ ఏఈని సిద్దిరాజ్‌ను నిలదీశారు. సర్వసభ్య సమావేశాల్లో చర్చించిన సమస్యలు పరిష్కారమే కావడంలేదని పలువురు ప్రజాప్రతినిధులు వాపోయారు. అనంతరం ఎంపీపీ మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వైస్‌ఎంపీపీ లక్ష్మీరాంచంద్రయ్య, ఎంపీడీఓ మధులత, డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్, ఎంపీటీసీలు శ్రీనివాస్‌గౌడ్, రేణుక, సంతోష, గీత సర్పంచ్‌లు హేమలత పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై చర్యలేవి?


సమస్యలను వివరిస్తున్న సభ్యుడు

పుల్‌కల్(అందోల్): స్వయం సంఘాల నిధులు, గ్రామైక్య సంఘాల నిధులు దుర్వినియోగమైనా అధికారులు చర్యలు తీసుకోవడంలేదని పుల్‌కల్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు నిలదీశారు. ఎంపీపీ చైతన్య విజయ్‌భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం పుల్‌కల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీ శ్రీనివాస్‌చారి మాట్లాడుతూ గ్రామైక్య సంఘాల్లో మహిళలు చెల్లించిన రుణాలను కొందరు సిబ్బంది చేతివాటం ప్రదర్శించి నిధులను దర్వినియోగం చేశారని, ఈ విషయంలో మహిళలు ఫిర్యాదు చేసినా ఐకేపీ అధికారులు స్పందించడంలేదని ఆరోపించారు. దీంతో నిధులు దుర్వినియోగంపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో విద్యుత్ తీగలు వేలాడుతున్నా ట్రాన్స్‌కో అధికారులు పట్టించుకోవడం లేదని మీన్‌పూర్ ఎంపీటీసీ దుర్గయ్య ఆరోపించారు. గ్రామశివార్లలోని విద్యుత్ స్థంభాలు ఒరిగిపోవడంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ రోడ్లు గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని వాపోయారు. ఇటీవల కురిసిన వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని సభ్యులు డిమాండ్ చేశారు. సమావేశంలో తహసీల్దార్ భాస్కర్‌కుమార్, ఎంపీడీఓ జయలక్ష్మి, ఆత్మకమిటీ అధ్యక్షుడు యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై నిర్బంధం తగదు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు
- కొనసాగుతున్న నిరవధిక సమ్మె


జహీరాబాద్ టౌన్: మాట్లాడుతున్న సాయిలు

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పరిధిలోని రంజోల్, అల్లీపూర్, మల్లాపూర్, బాబానగర్ తదితర ప్రాంతాల్లో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై నిర్బంధం ప్రయోగించడం తగదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెలో మంగళవారం పాల్గొని మద్దతుగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కనీసం వేతనం రూ.16వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మహిపాల్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

పటాన్‌చెరు: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో చేపట్టిన అంగన్‌వాడీ సమ్మెకు మద్దతుగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీల సమ్మెను ప్రభుత్వం అణచి వేయాలని చూస్తోందని ఆరోపించారు. సమ్మె డిమాండ్లు పరిష్కరించేవరకు సమ్మె చేపడతామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్మికులు గీతా, హైమవతి, రంగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు సంపూర్ణ మద్దతు

నారాయణఖేడ్: అంగన్‌వాడీ కార్మికుల పోరాటానికి కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి తెలిపారు. ఆర్డీఓ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు మంగళవారం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కౌన్సిలర్లు దారం శంకర్, వివేకానంద్, సద్దాం,నాయకులు వినోద్‌పాటిల్, దిగంబర్‌రెడ్డి, శంకర్ ముదిరాజ్, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి చిరంజీవి, కేవీపీఎస్ నాయకులు నర్సింహులు పాల్గొన్నారు.

సమ్మెకు మద్దతు

జిన్నారం(పటాన్‌చెరు): మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన సమ్మెకు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ కాటా శ్రీనివాస్‌గౌడ్, తదితర నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డె కృష్ణ, సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజుకు సమ్మె

హత్నూర(సంగారెడ్డి): తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మండల కేంద్రంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారంతో రెండో రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయుల నాయకురాలు మంగా, కవిత, మంజుల, సంగమేశ్వరి, ఆయాలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

వట్‌పల్లి(అందోల్): జోగిపేటలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు అందోలు–జోగిపేట మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు రంగ సురేష్, హరికృష్ణాగౌడ్, సీనియర్ నాయకులు ప్రవీణ్‌కుమార్, ప్రభాకర‌రెడ్డి, కృష్ణ, శివశంకర్‌గౌడ్, రాజేశ్వర్‌గౌడ్, అక్తర్, అలీఅబ్బాస్, బాలయ్య, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విచ్ఛిన్నానికి కుట్ర

సంగారెడ్డి టౌన్: అంగన్‌వాడీల సమ్మె విచ్ఛిన్నానికి ప్రభుత్వం కుట్ర చేస్తోందని సీఐటీయూ సహాయ కార్యదర్శి యాదగిరి మండిపడ్డారు. మంగళవారం సంగారెడ్డి మండల కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శశికళ, నాయకులు రజిత, విజయ, సుజాత, సంతోష, భూదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలి

మునిపల్లి(అందోల్): అంగన్‌వాడీలకు న్యాయం చేయాలని రైతు సమైఖ్య రాష్ట్ర అధ్యక్షుడు పృథ్వీరాజ్ ప్రభుత్వాన్ని కోరారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు మద్దతు పలికారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రమేష్‌గౌడ్, ఆయా గ్రామాల ఆంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఉద్యోగం పేరిటా నిలువు దోపిడీ**

పటాన్‌చెరు టౌన్: పార్ట్ టైం జాబ్స్.. అదనపు ఆదాయమని చెప్పి ఇద్దరి నుంచి రూ.34 లక్షలు దోపిడీ చేసిన సంఘటన అమీన్‌పూర్ పోలీసుస్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. అమీన్‌పూర్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని కిష్టారెడ్డిపేటకు చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగికి గత నెల 22న పార్ట్ టైం జాబ్ పేరుతో మెసేజ్ వచ్చింది. మెసేజ్‌ను తెరిచి వివరాలు నమోదు చేసి టాస్కులు పూర్తి చేశాడు. ఈ క్రమంలో 11దఫాలుగా రూ.29.4లక్షలు చెల్లించాడు. చివరికి తన డబ్బుతో పాటు వచ్చిన కమిషన్ ఇవ్వాలని కోరగా సైబర్ మోసగాళ్లు స్పందించలేదు. దీంతో మంగళవారం సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మరో ఘటనలో..

పటాన్‌చెరు పట్టణ పరిధిలోని కిష్టారెడ్డిపేటకు చెందిన వ్యక్తి ఫోన్‌కు సోమవారం ఉద్యోగం పేరిటా మెసేజ్ వచ్చింది. దీంతో మెసేజ్ తెరిచి వివరాలు నమోదు చేసుకొని పలు దఫాలుగా రూ.5 లక్షలు చెల్లించి ఇచ్చిన టాస్కులను పూర్తి చేశాడు. ఈ క్రమంలో బాధితుడు కమిషన్‌తో పాటు తన డబ్బు తిరిగి చెల్లించాలని కోరగా సైబర్ మోసగాళ్లు స్పందించలేదు. దీంతో బాధితుడు తాను మోసపోయినట్లు గుర్తించి సైబర్ పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశాడు. పై రెండు ఘటనలపై అమీన్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

◆ **క్రీడాపోటీలు ప్రారంభం**

మునిపల్లి(అందోల్): 14 నుంచి 17 ఏళ్లలోపు బాలబాలికలకు నిర్వహించనున్న క్రీడల పోటీలను ఎంపీపీ శైలజ, జడ్పీటీసీ మీనాక్షిసాయికుమార్ మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాల, బుదేరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ హరినందన్‌రావు, ఎంఈఓ దశరథ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, ఎస్‌ఐ రాజశేఖర్, ఉపసర్పంచ్ నాగేశ్ పాల్గొన్నారు.

కల్హేర్‌లో..

కల్హేర్(నారాయణఖేడ్): సిర్గాపూర్ మండల కేంద్రంలో స్కూల్ గేమ్స్‌ను ఎంపీపీ మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. మొదటిరోజు వాలీబాల్, ఖోఖో, ఇతర క్రీడలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ శంకర్, సర్పంచ్ జంగం స్వప్న, ఎంపీటీసీ పీరప్ప, నాయకులు మాధవరావుపాటిల్ పాల్గొన్నారు.

◆ **నియామకం**

నారాయణఖేడ్: నిజాంపేట్ మండల బీజేపీ అధ్యక్షుడిగా నిజాంపేట్‌కు చెందిన పుట్ట కాశీనాథ్ ముదిరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా బాచేపల్లికి చెందిన బబ్యానాయక్ నియమితులయ్యారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జన్‌వాడె సంగప్ప, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మారుతిరెడ్డి, ఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్ పాల్గొన్నారు.

◆ **గంగమ్మతల్లికి పూజలు**

◆ హత్నూర(సంగారెడ్డి): మండలంలోని సిరిపుర లింగాపూర్ గ్రామ శివారులోని సినిమాక్క చెరువు వద్ద మంగళవారం రెండు గ్రామాల ప్రజలు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు.

చట్టసభల్లో బీసీలకు ప్రాధాన్యత పెరగాలి

◆ జిన్నారం(పటాన్‌చెరు): చట్టసభల్లో బీసీలకు ప్రాధాన్యత పెరగాల్సిన అవసరం ఉందని, అప్పుడే బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందని చిట్కుల్ సర్పంచ్ నీలం మధు అన్నారు. గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి గ్రామంలో మత్స్యశాఖ ఆత్మీయ సమ్మేళనాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 65లక్షల జనాభా ఉన్న ముదిరాజ్‌లను సీఎం కేసీఆర్ విస్మరించటం బాధాకరమన్నారు. అనంతరం భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయంలో నీలం మధు పూజలు నిర్వహించారు.

◆ **బోనాలతో గ్రామం సుభిక్షం**

పటాన్‌చెరు టౌన్: శ్రావణమాసంలో జరిగే బోనాలతో గ్రామం సుభిక్షంగా ఉంటుందని ప్రజలు విశ్వసిస్తారని నీలం మధు అన్నారు. పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలోని మల్లికార్జున్ నగర్ కాలనీలో ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ప్రారంభోత్సవానికి నీలం మధు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

◆ **ఖేడ్‌కు నూతన బస్సులు**

నారాయణఖేడ్: ఖేడ్ ప్రాంతం కర్ణాటక, మహారాష్ట్రల సరిహద్దులతో పాటు మారుమూల ప్రాంతంలో ఉన్నందునా 10 కొత్త బస్సులను మంజూరుచేసి త్వరలో ఖేడ్ ఆర్టీసీ డిపోకు పంపుతామని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం తెలిపారు. నారాయణఖేడ్ డిపోను మంగళవారం రీజినల్ మేనేజరు సుదర్శన్, డిప్యూటీ రీజినల్ మేనేజరు జ్యోత్స్న, రీజినల్ డిప్యూటీ మేనేజరు దైవాదీనంలతో కలిసి సందర్శించారు.

◆ **బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాంరెడ్డి**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): సదాశివపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గడీల రాంరెడ్డిని నియమిస్తూ మంగళవారం సంగారెడ్డి ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు నిర్మలాజగ్గారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన్న, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్య తెలంగాణే లక్ష్యం'


ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చింతా ప్రభాకర్

కంది(సంగారెడ్డి): ఆరోగ్య తెలంగాణగా రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. మంగళవారం కంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు సరైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందించేందుకు ప్రభుత్వం సమగ్ర మహిళా ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ కేంద్రం ద్వారా అవసరమైన స్క్రీనింగ్ వైద్య పరీక్షలు, వ్యాధి నిర్ధారణ, చికిత్స, మందుల పంపిణీ వంటి సేవలను ఉచితంగా అందజేస్తోందని వివరించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, ఎంపీపీ సరళా పుల్లారెడ్డి, జెడ్పీటీసీ కొండల్‌రెడ్డి, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ విశ్వప్రసాద్, ఎంపీఓ మహేందర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణగౌడ్, ఎంపీటీసీ నందకుమార్, సర్పంచ్ విమలవీరేశం, వైద్యాధికారి ఉషారాణి, వైద్యులు పాల్గొన్నారు.

అలయ నిర్మాణానికి సహకరిస్తా

సదాశివపేట(సంగారెడ్డి): మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు ప్రియదర్శిని కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీతారామాంజనేయ అలయ నిర్మాణానికి సహకరిస్తానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు కౌన్సిలర్ నల్ల శివలక్ష్మీసత్యంగౌడ్ ఆధ్వర్యంలో వార్డులోని సీతారామాంజనేయ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు చింతా ప్రభాకర్‌ను కలిసి మద్దతు తెలిపి సన్మానించారు.

ప్రభుత్వాస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం

న్యాల్‌కల్ (జహీరాబాద్): ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం అందుతుందని డిప్యూటీ డీఎంహెచ్ఓ శంకర్ అన్నారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రంలో ప్రతి మంగళవారం మహిళలకు అన్ని రకాల పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో వైద్యులు స్వేతప్రియ, గణపతిరావు, హెల్త్ సూపర్‌వైజర్ మార్తా, నాయకులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.


గ్రామ పంచాయతీ భవనం పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ఆరోగ్య మహిళా కేంద్రం ప్రారంభం

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని వివరించారు. కార్యక్రమంలో వైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మునిపల్లిలో..

మునిపల్లి(అందోల్): ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మహిళ ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ శైలజా శివశంకర్, జెడ్పీటీసీ మీనాక్షిసాయికుమార్ ప్రారంభించారు. సర్పంచ్ రమేశ్, డాక్టర్ సంధ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు మెరుగైన వైద్య చికిత్సలు

హత్నూర(సంగారెడ్డి): మహిళలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు ప్రభుత్వం ఆరోగ్యం మహిళా కేంద్రాలను ప్రారంభించిందని ఎంపీపీ నర్సింహులు తెలిపారు. మంగళవారం హత్నూర ప్రభుత్వ దవాఖానలో ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, యువత అధ్యక్షుడు కిషోర్, వైద్యురాలు రజిని, నాయకులు బుచ్చిరెడ్డి, కిష్టయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

'రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే'


మాట్లాడుతున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

ఝరాసంగం(జహీరాబాద్): రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీ మంత్రి చంద్రశేఖర్ ధీమా వ్యక్తం చేశారు. దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఝరాసంగంతో పాటు కుప్పానగర్, ఎల్గోయి గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించి అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తనను జహీరాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే గెలిచిన వెంటనే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. పదేళ్ల కాలంలో సీఎం కేసీఆర్ చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తానన్నారు. అనంతరం ఝరాసంగం గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు ఇస్మాయిల్, అలీమ్, ఖాజాతో పాటు 20 మంది కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావు పాటిల్, ఎంపీపీలు దేవదాసు, గిరిధర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ మల్లన్నపాటిల్, ఎంపీటీసీలు శంకర్‌పాటిల్, శకుంతల, శంకరమ్మ, నాయకులు పాల్గొన్నారు.

సిద్ధివినాయక ఆలయంలో పూజలు

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని రేజింతల్ గ్రామ శివారులోని సిద్ధివినాయక ఆలయంలో మంగళవారం మాజీ మంత్రి చంద్రశేఖర్ పూజలు చేశారు.

జహీరాబాద్‌లో..

జహీరాబాద్: పట్టణంలోని దర్గా, చర్చిలలో మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ చీఫ్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ బుధవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎంపీపీ గిరిధర్‌రెడ్డి, జెడ్పీటీసీ నాగిశెట్టి రాథోడ్, నాయకులు ఎండీ ఖాజా, అర్షద్ పటేల్, షాకీర్, అర్షద్, గుండ్‌రెడ్డి పాల్గొన్నారు.

'ప్రజలకు అందుబాటులో ఉంటా'


కల్హేర్: స్కూల్ గేమ్స్ ప్రారంభిస్తున్న ఎంపీపీ మహిపాల్‌రెడ్డి

జహీరాబాద్: నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి తన వంతు సేవలందిస్తానని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై.నరోత్తం అన్నారు. మంగళవారం రాత్రి సిద్దిలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గానికి తగిన సమయం కేటాయిస్తానన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతానన్నారు. ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. తొలుత సభ్యులు శాలువా, పూలమాలలతో ఆయన్ను సత్కరించారు. సమావేశంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు సంగ్రాం పాటిల్, కార్యదర్శి సి.వెంకటేశం, అసిస్టెంట్ గవర్నర్ మహిపాల్‌రెడ్డి, కోశాధికారి రఘునందన్ రెడ్డి, డాక్టర్లు చంద్రశేఖర్, శేషురావు, సీతారామరాజు, సభ్యులు వెంకట్‌రెడ్డి, సిద్ధన్న సంగమేశ్వర్, వై.జయసింహారెడ్డి, నాగభూషణం, నోయల్ దీపక్, రమేశ్, రాజయ్య, మోహన్, రుద్రప్పపాటిల్, పాపిరెడ్డి, లక్ష్మయ్య, శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.